# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07
సంచిక : 04

**నేపథ్యం:**
**ఐకమత్యము - ఏకత్వము**

భాద్రపద శుద్ధ పౌర్ణమి
సెప్టెంబర్ 29, 2023

| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | అల్లా మాలిక్ అనే అవగాహనతో మన ఇష్టానుసారం జరగాలి అనే దురభిప్రాయాన్ని తీసేసుకుంటే కోపానికి తావేలేదని శ్రీ సార్ ఆ సత్సంగంలో చెబుతున్నారు . http://saimastersevatrust.org/Speeches/How%20to%20get%20rid%20of%20Anger.mp3 |
|---|---|

**అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ ।**
**నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥ 13 ॥**
**సంతుష్టః సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।**
**మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తః స మే ప్రియః ॥ 14 ॥**

**-Bhagavad Gita: Chapter 12, Verse 13-14**

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్     ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | భక్తుల అనుభవాలు | 10 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 16 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | 18 |
| 5 | సార్ సత్సంగం | 29 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 32 |




సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సంపాదకీయం

ఓం సాయిరాం

"ప్రతి పట్టణములో పెద్ద పెద్ద కర్మాగారములుండును. అందు పనిచేయువారు అనేకమంది యుందురు. తమ కష్టసుఖములను తెలుపుకొనుటకు ఈ పనివారందరు మూడు, నాలుగు కార్మిక సంస్థలుగా నేర్పడుట కద్దు. **మూడు, నాలుగు కార్మిక సంస్థలున్నవనగా వారిలో ఐకమత్యము లేదనే అర్థము.** (అదే ఉన్నచో ఒకే ఒక కార్మిక సంస్థ యుండును గానీ బహుళములుగా నుండవు కదా! అనేక కార్మిక సంస్థలుండుట అనగా ఐక్యత అనునది లేదని నిరూపించును.)" - అగ్ని సూక్తము అగ్ని యోగము (మాస్టర్ E. K.)


ఈ వ్యవహారము అన్నిచోట్లా సంస్థలలోనూ, కుటుంబాలలోనూ, కనపడుతుంది. ఇదేమీ అసహజం కాదు. కానీ ఈ శైలి మందిరాలలోనూ, ముఖ్యంగా సద్గురు భక్తుల / సేవకుల మధ్య కనపడటం తీవ్ర విచారకరం! ఎందుకు అంటే సద్గురువు యొక్క అద్భుత లీలల ద్వారా అనుభవమయ్యేది సృష్టిలోని ఏకత్వము! అట్టి అద్భుతాన్ని కూడా ప్రక్కన పెట్టి ఎవరి మాట వారు నెగ్గించుకునే ప్రయత్నం అంతా మనపై కరుణతో మన దగ్గరకి వచ్చి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దుర్గాస్వామి

మనల్ని ఉద్ధరించుదామనుకున్న సద్గురువును దూరంగా పెట్టటమే కదా ! ముఖ్యంగా మనకి తారసపడేవి ఇవి.

1. సద్గురువుకి / భగవంతునికి సేవ ఇలానే చేయాలి, నేనే చేయాలి, నేనే కనిపెట్టాను, నాకు చెప్పకుండా చేస్తారా అనే భావన ఉన్నవాళ్ళం కొందరం.
2. అంతా సద్గురువే చేయిస్తున్నారు, మనం ఏమి చేస్తాము? అని అంటూనే / భావిస్తూనే ఎవరికి కావలసినట్టు వారు అవకాశంగా చేసుకునే వాళ్ళం కొందరం.
3. ఎవరికి వాళ్ళం ధర్మాత్ములము / ధర్మం తెలిసిన వారము అనే భావనతో ఉంటూ ప్రక్కవారు ధర్మసూక్ష్మం తెలియని వారు, ధర్మాన్ని ఆచరించనివారు అనే భావంతో వారిని ప్రక్కన పెట్టె వాళ్ళం కొందరం.
4. కొంచెం పని చేసి దాని గురించి ఎక్కువగా చెప్పుకొనే వాళ్ళం కొందరం. ప్రక్కవారికి పని పురమాయిచే వాళ్ళం కొందరం.
5. కొంతమందితో బాగానే ఉంటాము. ఇంకొంత మందితో కలవము. కలవలేము.


ఎందుకు అంటే సద్గురువు చెప్పినది ఏమిటి, చేయమన్నది ఏమిటి, సద్గురువు సామర్థ్యం ఏమిటి అనేది మరవటమే కారణం! పైగా నా మాటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నెగ్గాలి, నా మాటకు ఎదురు చెప్పకూడదు అనే ఒక దురభిప్రాయం. వారు చెప్పినా వినరు, వారికి తోచినట్లు చేస్తారు అనే భావం కారణం కావచ్చు.

భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. ఆ భిన్నాభిప్రాయాలను ఒక నిర్ణీత కాలంలో అందరితో కలసి కూలంకషంగా చర్చించుకోవాలి. మన అభిప్రాయాలు మన సద్గురువు చెప్పిన దాని ప్రకారం ఉన్నాయా లేదా అని రాచి చూచుకుంటూ, ఒక నిర్ణయానికి రావాలి. దాని తర్వాత ఆ నిర్ణయానికి హృదయ పూర్వకంగా మనల్ని మనం సమర్పించుకోవడం ద్వారా మనం ఐకమత్యముగా ఉంటూ, దాని ద్వారా అందరిలో ఉన్న ఆ సద్గురువును చూడగలిగే స్థితి రావటం ముఖ్యం!


మనం సద్గురువు దగ్గరకి వచ్చి సేవ చేస్తున్నాము అంటే అది ఆ సద్గురువు పెట్టిన భిక్ష మనకు, అని మనం తెలుసుకోగలుగుతున్నామా? లేదే! నేను బాగా సేవ చేస్తాను, ప్రక్కవాడు సరిగ్గా చెయ్యట్లేదు అని వాళ్ల మీద దురభిప్రాయాలు ఏర్పరచుకుంటూ, ఒక్కొక్కప్పుడు నేను కరుణామయుడనై ప్రక్కవారికి సేవ ఎలా చేయాలో కూడా చెప్పాలి వారిని బాగు పరచాలనే భావాలు నా అజ్ఞానం కాక మరి ఏమి అవుతుంది ? ఏ పని చేసే అవకాశం వస్తే అదే ఆ జగన్నాధుని పని అనే భావంతో చెయ్యలేకపోవటం ఆ సద్గురుని బోధనాదక్షతను అంది పుచ్చుకోలేక పోవడమే కదా! ఇది తెలియకపోవటం ఎంతటి అవివేకం!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఈ ఎరుక కలిగి ఉంటేనే, ఆ విధంగా నడచుకుంటేనే సద్గురు కృపకు అడ్డమున్న పేడకుప్ప పగిలి ఆ సద్గురుని కరుణామృతము అనుభవము అవుతుంది అని అనుక్షణము గుర్తుంచుకోవాలి.

ఇది అంతా ఎందుకు అంటే మనం ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, అనుభవించినా అనుభవించక పోయినా సద్గురువు సర్వ వ్యాపకుడు. అంటే అంతటా ఉన్నవారు. అన్ని జీవులు, నిర్జీవులలో ఉన్నవాడు. **అన్ని జీవులలో చూడలేకపోయినా సద్గురువు భక్తులలో చూడటానికి ప్రయత్నం చేయటానికి ఏమైంది? ఇదే కదా సద్గురువు ఇచ్చిన ఏ మాత్రం ఇబ్బంది లేని లాబరేటరీ!**


అలాంటి లాబరేటరీలో మనం ప్రతి ఒక్కరితో హృదయ పూర్వకంగా మాట్లాడుకోలేక పోతే గురు బంధువులుగా మన స్నేహానికి అర్థమేమిటి? మనం ఒకరిలో చూసిన లోపాలను వారి శ్రేయస్సు రీత్యా వారికి తగినట్లు చెప్పుకోలేకపోతే, మనలోని లోపాలను గురుబంధువులు ఎరుక పరచినప్పుడు సహృదయతతో స్వీకరించలేకపోతే, మన స్నేహానికి అర్థమేమిటి? ఎవరైనా మనలో లోపాలు చెపితే అది సద్గురువు కృపగా తీసుకొని సరి దిద్దుకొనే ప్రయత్నం చేయకపోతే సద్గురువుకి సేవ చేయటం అనేది ఒక నవ్వులాటగా ఉండదా? మనం ఒక పని చేయలేకపోయినా, ఇంకొకరు చెప్పిన పని చేయలేక పోయినా అది అంతా ఒక ఆటలాగా తీసుకొని ఎదుటి వారికి ప్రేమగా చెప్పలేకపోతే మన (విశ్వ)గురుసేవకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అర్ధమేమిటి? ఆ చెప్పే చనువు మనము మన గురుబంధువులకే ఇచ్చుకోలేకుంటే మన గురువాణిని మనం విశ్వమంతటి నుండి వినేది ఎలా?

**ఎప్పటిదాకా మన ఇష్టాయిష్టాలను సద్గురు సేవ అనే ముసుగులో నెరవేర్చుకోవాలని చూస్తూ ఉంటామో అప్పటిదాకా సద్గురు సేవలో మనం సమిధలు అవ్వటం మాని మన ఇష్టాఇష్టాలకు బానిసలు అయ్యామని అర్ధం. మనసులో ఎప్పటి వరకు మనకు అన్నీ తెలుసు, కావున మనము చెప్పినట్లు జరగాలి అని ఉన్నామో అప్పటి దాకా మనం శరణాగతి చెందలేదని, అందుచే ధర్మాత్ములు అవ్వలేమని, తదనుగుణంగా ధర్మ సూక్ష్మం తెలియదని ఎరుక కలిగించుకోవాలి.**

సద్గురు భక్తులు అందరూ ప్రయత్న పూర్వకంగా ఎందుకు ఐకమత్యంగా ఉండాలో శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సాయినాధ బోధామృతంలో చెప్పినది (క్రింద ఇచ్చినది) అందరమూ అర్ధం చేసుకొని మనల్ని మనం తరచి చూచుకుంటూ, ఇతరుల నుండి ప్రేరణ పొందుతూ మనం అందరం ఆచరించగలగాలని శ్రీ సార్, శ్రీ భరద్వాజ మాస్టర్ ని ప్రార్ధిద్దాం!!!

**శ్రీ సాయినాధ బోధామృతం**

"మనం ఒకరి నుండి ఒకరు వేరు అన్న భావం బలపడడానికి ఆధునిక జీవితంలో ఒక కుటుంబంతో ఒక కుటుంబానికి ఎట్టి సంబంధాలూ లేకుండా బ్రతకడం ఒక పెద్ద కారణం. అలా కాక భక్తుల కుటుంబాలన్నీ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

వారానికో, పక్షానికో ఒకచోట సమావేశం కావడం, కలసి వేడుకలు పూజాదికాలు చేసుకోవడం దీనికెంతో ఉపకరిస్తుంది.....”

https://www.saibharadwaja.org/books/readbook.aspx?book=Sri-Sainathaprabodhamruthamu&page=15


అలా పైన చెప్పినట్లు వేడుకలు చేసుకుంటూ ఒకరిలో ఒకరు సాయిని చూచుకుంటూ, అట్టి వివేకంతో, సహనంతో ప్రేమతో వుండడం వలన ఒకరినుండి ఒకరు వేరన్న భావం పలచబడుతుంది. అందరొక కుటుంబముగా రూపొంది తమవారిగా తలచి ఒకరి కష్టసుఖాలు వొకరు పంచుకొనే ఆత్మీయత రావాలి. ఇలా ఒక పరిమితిదాటి కుటుంబ ప్రేమ ఏర్పడ్డప్పుడు ఎవరినయినా ప్రేమించగల సామర్ధ్యము, తమ బంధువులపట్ల ప్రత్యేక మమకారము తగ్గుతాయి. అందరిపట్ల సమభావం రావాలి. కారణం అందరిలో సాయి సమానంగా వున్నారు. సాయిపై గల ప్రేమ కారణంగా వారందరిపైనా ప్రేమ ఏర్పడుతుంది. అవసరాల వలన, మమకార బాంధవ్యాల వలన గాక! అప్పుడు అందరిలోని 'నేను' అన్న ప్రజ్ఞమీద మన దృష్టి ఎక్కువ కేంద్రీకృతమై భేద దృష్టి పలచబడినదని గుర్తు. అలాంటి భక్త కుటుంబాలలో ఎవరైనా మనపట్ల భేదభావంతో ప్రవర్తించినా మనం మాత్రం వారు మనము వేరన్న గత అజ్ఞాన సంస్కారబలం చేత, - దానివలన ఏర్పడిన ఋణానుబంధం వలన యిప్పుడిలా ప్రవర్తిస్తున్నారనీ, కాని వారి రూపంలో గూడ ఆ ఒక్క ఆత్మతత్వమే ఉన్నదనీ గుర్తించాలి. ఈ సందర్భంలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

సాయి అసూయను జయించడం గురించి, ఎవరైనా మనపై కోపించినా మనమెలా మసలుకోవాలో చెప్పిన సూక్తులను పఠించి అలా చేసినవారిని స్మరించి, వారి రూపంలో మనసార సాయి తత్త్వాన్ని భావించి, మనస్సులోకి వైరభావాన్ని రానివ్వకుండా చూచుకోవాలి. ప్రకృతి సహజంగా వెనుకటి అలవాటువలన ఎప్పుడైనా మనమూ ఆవేశపడి ప్రతిక్రియ చేయడం సంభవిస్తే దానిని గురించి సాయి ప్రార్ధనానంతరం, చరిత్ర పారాయణానంతరం ఆ సంఘటన గురించి పునరాలోచన, ఆత్మవిమర్శ చేసుకోవాలి. మన శ్రేయస్సుకు మనమే ఎలా విఘాతం కలిగించుకొన్నామో గుర్తించాలి. వీలయితే అవతలివారితో పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేసుకొని మన పొరపాటును మన్నించమని చెప్పాలి, లేక తొలగియుండాలి గాని మనస్సులోని భేదాన్ని మాత్రం నిలువనివ్వకూడదు. **"ఎవరినీ నీ శత్రువులుగా తలచకు"** అన్న సాయి వాక్యాన్ని పాటించ యత్నించాలి. ---

**శ్రీ సాయిలీలామృతం  జన్మాంతర జ్ఞానం అధ్యాయం నుండి :**


"మానవులు చేసిన కర్మలేకాదు, భావాలు కూడ మరు జన్మలకు కారణమౌతాయి. అందుకే సాటి మనిషిని, "పనికిమాలినవాడా!" అని తిట్టినా గూడ నరకమొస్తుందని క్రీస్తు చెప్పాడు. సాటివారిని పరోక్షంగా నిందించడం పాపమని సాయి బోధించిన మరొక సంఘటన యింతకు ముందు గమనించాము. అందుకే మానవుడు సాత్విక భావాల


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నలవరచుకుని అసుర భావాలను తొలగించుకోడం ఆధ్యాత్మిక జీవితానికంతటికీ పునాదిగా చెప్పింది భగవద్గీత"

**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ కి జై!**

## భక్తుల అనుభవాలు


సుబ్బరామయ్య సార్ సమాధి అయిన తర్వాత వేణుగోపాల్ సార్ సాయి సుబ్రహ్మణ్యం తో e-magazine మొదలు పెట్టి ప్రతి నెల పూర్ణిమ రోజు పబ్లిష్ చేద్దామని అనుకొని ఆ విషయం ప్రసాద్ తో చెప్పారు. ప్రసాద్ కి సుబ్బరామయ్య సార్ చెప్పిన మాట "నెల నెల ఒక మాస పత్రిక పబ్లిష్ చెయ్యాలంటే కష్టం అవుతుంది" అని చెప్పిన మాట గుర్తుంచుకొని వద్దని చెప్పాడు. కొన్ని వారాల పాటు ఈ విషయమై డిస్కషన్ జరుగుతోంది. ఒకరోజు ప్రసాద్ సుబ్బరామయ్య సార్ సమాధి దగ్గర ఉన్నప్పుడు వేణు సార్ ఫోన్ చేసి మాట్లాడుతూ సుబ్బరామయ్య సార్ దగ్గర చీట్లు వేసి నిర్ణయం తీసుకుందాం అని ప్రసాద్ ను సార్ సమాధి దగ్గర చీట్లు వెయ్యమన్నారు. ప్రసాద్ చీట్లు వేస్తే e-magazine ప్రారంభించమని సార్ చెప్పారు. ఆ తర్వాత నుండి వెనక్కి తిరగకుండా 5 సంవత్సరములుగా నడపబడుతోంది. ఒక్కొక్కసారి కొన్ని విషయాలు add చెయ్యాలనుకుంటే టైప్ చెయ్యటానికి టైం ఉండదు. మంచి విషయం భక్తులకు అందించటమే ముఖ్యమని చేతితో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

వ్రాసిన దానిని ఇమేజ్ గా క్యాప్చర్ చేసి మాగజైన్ లో పెట్టేవారము. ఈ సంఘటన ద్వారా నిత్యసత్యులు అయిన శ్రీసార్ ఎరుకపరిచింది ఏమంటే

- భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం అనే సత్యాన్ని అర్థం చేసుకోవటం వల్ల
- ఏమి చేస్తే బాగుంటుంది అనేది అందరి అభిప్రాయాలూ నిస్సంకోచము, నిష్కపటముగా మాట్లాడుకోవటం వల్ల,
- వచ్చిన ఇబ్బందులలో / భిన్నాభిప్రాయాలలో సార్ guidance తో నడవటం వల్ల,
- హంగు ఆర్భాటాలు లేకుండా ఉండటం వల్ల,
- సార్ guidance తో నడవాలన్న readiness వల్ల

సద్గురు కృప మనకే కాక మన తోటి వారికి కుడా అనుభవము అవుతుంది.
ఒక్కొక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఆ e-magagine మనం వ్రాసినది కాదు, మన చేత వ్రాయబడుతున్నదని వ్రాసేది సద్గురు సుబ్బరామయ్య సార్ అదృశ్య హస్తం అని తెలియటం వల్ల అందరమూ హాయిగా ఉన్నాము. శ్రీ సార్, స్వామి వారికీ అ మన సమయం ఇచ్చేటట్లు చేయిస్తున్నారు, నడిపిస్తున్నారు.


ఒక సమయంలో ప్రసాద్ అందరితోనూ వంతు పెట్టుకునేవాడు. "నాకంటే వాళ్ళు ఏం గొప్ప? నేను ఎవరికి కంటే తక్కువ' అనే భావాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తస్వామి

ప్రసాద్ కి ఉండేవి. ప్రసాద్ శ్రీ సార్ కి ఈ విషయం చెప్పాడు. సార్ ప్రసాద్ ను "కాక బలి" పెట్టమని చెప్పారు. బెంగళూరు వచ్చిన తర్వాత ఒక మూడు రోజులు అంటే సోమవారం నుంచి బుధవారం దాకా మనస్ఫూర్తిగా ప్రసాద్ అన్నం తినే ముందు భావయుక్తంగా కాకబలి పెట్టాడు. బుధవారం రోజు ప్రసాద్ కి వచ్చిన భావ పరంపర ఇలా ఉన్నది: ఎంత మంది శ్రమ వల్ల ఆహారం నా చేతికి వచ్చింది. అన్నం మనకు రావటానికి వడ్లు కోసేవారు, వడ్ల నుండి బియ్యం తీసే మోటార్, దానిని తయారు చేసిన వాళ్ళు, ఇలా ఎంతో మంది కష్టపడ్డారు. అది నా కోసం కాదు, అందరి కోసం చేశారు. వంతు పెట్టుకోవాలంటే ప్రపంచంలోని ప్రతి ఒక్క వ్యక్తితో పెట్టుకోవాలి! అందువలన వంతులు పెట్టుకోవటం అవివేకము అని అనిపించింది. అప్పటి నుండి ప్రసాద్ కి ఇంకొకరితో వంతు పెట్టుకోవటం పోయింది.


**సార్ నిత్య సత్యులై అనుక్షణము చూస్తూ నేర్పించినది సాయి శివ ఇలా చెపుతున్నారు:** ఆఫీస్ లో గానీ ల్యాబ్ లో గానీ సెక్రటరీకి ఏమి చేయాలో చెప్పాను. తర్వాత ఆ సెక్రెటరీ చేసే పని తీరును బట్టీ ఆమెకి మినిమం ఏమి చెయ్యాలో కూడా తెలియక కుండా ఎలా ఉంటారు, ఈ మాత్రం కూడా తెలియదు అని మనసులో భావన ఉండేది. అంతేకాకుండా కొన్నిసార్లు సెక్రటరీతో ప్రతి ఒక్క విషయము నేను చెప్పాలా? ఈ మాత్రం కూడా తెలియదా నీవు నాకు సెక్రటరీనా? లేక నీకు నేను సెక్రటరీనా? అనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఆలోచనలు వచ్చాయి. వాళ్ళలో భగవంతుడిని చూడటం లేక, వారి పట్ల మన భావాలు ఎలా ఉన్నాయో చూపించటానికా ? అన్నట్లు ఒకరోజు స్వప్నంలో సార్ శివకు కరెంట్ మీటర్ బిల్లు ఇచ్చి ఒక ఇల్లు చూపించి పని చేయమని చెప్పారు. సార్ ఏమి చేయమన్నారో శివకు అర్థం కాలేదు. సార్ వెంటనే గబా గబా వచ్చి ఎంతో ప్రేమతో ఓర్పుగా ఇలా చెయ్యాలని చెప్పాను అని వివరించారు. (సార్ భౌతికంగా ఉన్నప్పుడూ కూడా చెప్పిన చిన్న పనులు అర్థం కాకపోయినా సార్ ఏనాడూ ఇది కూడా అర్థం కాలేదా? ఎందుకయ్యా ఈ చదువులు అని ఏనాడూ అనలేదు. కానీ నేను ఏమి చేస్తున్నాను ఈ మాత్రం తెలియకపోతే వీళ్ళ ఇంత చదువుకుని ఉపయోగం ఏముంది? అని అంటున్నాను) అంటే నాకు ఏమి చెయ్యాలో నేర్పిస్తున్నారు, చెబుతున్నారు. ఆ సంఘటనతో మీకు ఎన్ని సార్లు చెప్పాను, ఎలా చేశాను. మీరు అవతల వారితో ఏమి చేస్తున్నారు  అని చెపుతున్నట్లున్నది.


సాయి M. S. చేసేటప్పుడు వాళ్ళ Supervisor వేరే దేశం వెళ్లారు. ల్యాబ్ లో రాత్రి కూడా వర్క్ చేసుకొనేవాడు. ఒక ఫ్రెండ్ ఎప్పుడూ పాప్ మ్యూజిక్ అందరికి వినిపించేలా బయటకి పెట్టుకొని వింటూ పని చేసుకొనే వాడు. మిగిలిన ల్యాబ్ మెంబెర్స్ కు ఇబ్బంది లేకపోయినా సాయి కి చాలా ఇబ్బందిగా ఉంటూ వర్క్ జరిగేది కాదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అప్పుడు ల్యాబ్ కంప్యూటర్స్ లోనే వర్క్ ఎక్కువ కావటం వల్ల సాయికి అక్కడే అలాగే చేసుకోవటం తప్ప వేరు మార్గం లేదు. ఈ మ్యూజిక్ పెడితే పని చేసుకోలేకున్నాను అని ఆ ఫ్రెండ్ కి చెప్పినా వినేవాడు, పట్టించుకొనే వాడు కాదు. అలానే కోనసాగేది. ఇంక తప్పుకోడానికి సాయి ఒక Ear ఫోన్స్ కొని ఇచ్చి వాటిని పెట్టుకొని అతనిని వింటూ చేసుకోమని, నాకు ఇబ్బంది ఉండదని, ఆ ఫ్రెండ్ ను రిక్వెస్ట్ చేస్తే మొదట కొద్ది రోజులు పెటుకున్నాడు. తరువాత తనకు అలా convenient గా లేదు అని చెప్పి మరల లౌడ్ వాయిస్ తోనే పెట్టేవాడు, పగలు రాత్రి కూడా! అతనిపై సాయి కి కోపం రావటం మొదలు అయ్యి ఒక రోజు సాయి baba పటం ముందు ఒక గంట నుంచొని నామస్మరణ చేస్తూ రాగద్వేషాలలో చిక్కుకోకుండా చేయమని ప్రార్ధించాలి అనిపించి చేసాడు. మరురోజు చిత్రంగా మాటల సందర్భంలో అతను "నువ్వు నాకు అడిగినప్పుడు నేను కుక్కలకు తినబెట్టటానికి బిస్కెట్స్ ఫ్రీగా కొనిఇవ్వు, నేను నువ్వు అడిగినట్లు ల్యాబ్ లో మ్యూజిక్ పెట్టడం ఇంక మానివేస్తాను" అని ఈ DOG contract తో మ్యూజిక్ పెట్టడం తనంట తను మానివేసాడు! "ఎన్ని సార్లు అడిగినా కానిది, ఈ ప్రయత్నాలతో కుదరనిది, అడగకనే సర్వము చక్కబెట్టగల సద్గురునికే / సద్గురు స్మరణ తో సాధ్యము" అన్న ఈ అనుభవాన్ని ప్రసాదించారు. **ఈ contract ను GOD**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దుర్గాస్వామి

**అయిన గురువు కాక మరి ఇంకెవరు కుదిర్చారు?** ఈ రీతి ఎప్పుడూ తోడుండి నడపమని ఆ కరుణామయుడు అయిన సద్గురునికి ప్రార్ధన.


సాయి కి Ph.D. చేసేటప్పుడు తరచూ గొలగమూడి శ్రీ సార్ సన్నిధికి వచ్చేయాలని ఉండేది. “గొలగమూడి లో స్వామి నిన్ను ఉంచు కుంటారు” అని సార్ ఇచ్చిన అభయం తో సార్ సన్నిధిలో ఉండటానికి Ph.D. త్వరగా కంప్లీట్ చేసుకోవాలి, అయిపోవాలి అని ఉండటమే కాక దానికి వాళ్ళ గైడ్ కంప్లీట్ అని accept చేసి పంపిచివేయటం లేదు, అడ్డుగా ఉన్నారు, అన్న భావాలతో రాగ ద్వేషాలలో చిక్కుకున్నాడు. శ్రీ సార్ దానిని గుర్తించి, గుర్తింప చేస్తూ **“ముల్లు వెళ్ళి ఆకు మీద పడ్డా, ఆకు వెళ్ళి ముల్లు మీద పడినా ఆకుకే ఇబ్బంది”, “నువ్వేమి సాధువువి ? మా అందరి దగ్గర వినయంగానే ఉంటావు, మీ గైడ్ ఏమన్నా అంటే చాలు, గై! మని లేస్తావు, (వాడు) ఆయన నన్నంటారా (డా) ?” అని “వెంకయ్య స్వామి నీకు ఓరిమి నేర్పడానికే చేస్తున్నారు ఇట్లా”, “నేను చెబుతున్నాను కదా ! లేకుంటే ఈ పాటికి నీ Ph.D. ఎప్పుడో అయిపోయేది”. “ఆయన (మీ గైడ్) కేకలించి ఛీ! కొట్టినా తుడిచేసుకొని వెళ్లిపోవాలి. తుడిచేసుకొని వెళ్లిపోవాల. అప్పుడు వెంకయ్య స్వామి సంతోషిస్తారు. నీ ముళ్ళు (ఇంద్రియ చాపల్యము, బలహీనతలు) అన్నీ తీసేసి దగ్గరకు తీసుకుంటారు”** అని సందేశం ఇవ్వటమే కాక ఆ రీతి జీవింప చేయటం ఆ ప్రేమమయుడు, సర్వ సమర్ధుడు, సర్వజ్ఞుడు అయిన శ్రీ సార్ కే చెల్లింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

**22 మే 2005**

- సార్ నన్ను ఉద్దేశిస్తూ రామకృష్ణ పరమహంస గారి అమృతవాక్కులలో ఆహారం వస్త్రధారణ గూర్చి చెప్పారు:

- బయట ఎక్కడ తినకూడదు.
- కర్మాంతరాలలోని భోజనం తినకూడదు.
- మనం మన బంధువులకు దూరం అవుతామని మొహమాట పడకూడదు. స్వామికి దగ్గర అవ్వాలి.

- గురువును ఆశ్రయించిన తర్వాత

- అనుభవము అనెడి కౌపీనమును బిగించి, ఏ ఆహారం తింటే గందరగోళంగా ఉందో గమనించి వర్జించాలి.
- చాపల్యాలను నశింప చేసుకోవాలి.
- ఆశ అనెడి మిక్కుటమగు బరువును వదిలివేయాలి.

పైన చెప్పిన విషయాలను చేయలేకపోతే ఏమిటి మార్గం? గురువును అనన్యంగా శరణ వేడి ప్రాణాలను కూడా లెక్క చేయక సేవ చేయాలి.

**22 మే 2005 రాత్రి సత్సంగం:**

- టీవీలో సినిమాలను చూడకూడదు. నిగ్రహం ఉంటే అక్కడి నుంచి వెళ్ళిపోయేది లేదా నిద్రపోయేది. లేకపోతే వివేక విచారాలతో దాన్ని అణగకొట్టాలి, తీసివేయాలి.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి


- వివేక విచారాలు చాలా ముఖ్యం. ఏ జీవికి ఏమి అనుభవం కావాలో అవి జరుగుతాయి. గతం (past) గురించి ఆలోచించకూడదు. భవిష్యత్తు (future) గూర్చి ప్లాన్స్ వేయకూడదు అనేది నరనరాల్లో జీర్ణం కావాలి.
- సాయి లాగా నామస్మరణ చేయడం చాలా కష్టం. తలకాయ పైకెత్తకుండా ఉంటాడు. టెస్ట్ చేసినా ఎప్పుడు నామస్మరణ చేసుకుంటూ తలదించుకొని నడిచేవాడు.
- నామస్మరణ చేస్తుంటే పాపం నశిస్తుంటుంది పుణ్యం పెరుగుతుంది. పుణ్యం బరువు పెరిగిన కొద్దీ గురువు చెప్పిన పనులు చెప్పినట్లు చేసేటట్లు తోసి చేయిస్తుంది.
- శివరామయ్య గారు ఏమి చేసి ఉంటే స్వామి చెప్పిన పనులు చేసేవాడు? కొవ్వు ఉంది కాబట్టి శక్తి ఉండి అర్ధరాత్రి భార్యను లేపేటట్లు చేస్తుంది. అందువలన ఆహారం తగ్గించాలి. ఆ విధంగా తినాలి. అప్పుడు శక్తి ఎక్కడి నుండి వస్తుంది?
- మంత్రోపదేశం ఆత్మజ్ఞాని దగ్గర నుండి తప్ప మిగిలిన వారి దగ్గర నుండి తీసుకోకూడదు. ముందర రాగద్వేషాలని జయించాలి. వివేక విచారాలతో రాగద్వేషాలని జయించాలి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

గొలగమూడి

26-04-2000

పూజ్య గురుబంధు శ్రీమతి K.భవానీ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మీరు అడిగినట్లు అవధూతలీల, బోధామృతం, స్వామి సన్నిధి, పి|| దైవం, స్వామి కృప 1157 Rs. పుస్తకాలు అశ్వారావుపేట క్రాంతి ట్రాన్స్ పోర్ట్ పై పంపుతున్నాను. లారీ రసీదు ఇందు వెంట పంపుతున్నాను. ఆ రసీదు వెనుక మీరు సంతకం చేసి ఎవరిద్వారా పంపినా పుస్తకాలు వస్తాయి. అక్కడనుండి మీరు తెప్పించుకోండి. డబ్బు మీరు వచ్చేటప్పుడు తెచ్చినా సరే లేక శ్రీ స్వామి వారి ఆరాధనకు మనవాళ్ళు వస్తుంటే పంపినా పరవాలేదు. లేక బ్యాంకు ద్వారా పంపాలంటే D.D. కి 30 రూపాయలు కమీషన్, రిజిష్టరు పోస్టు ఖర్చు 20 రూపాయలు = ఈ యాభై రూపాయలు మిగిలిపోతాయి. నెల్లూరులో ఏ బ్యాంకుకైనా పెసల సుబ్బరామయ్య అనే పేరుతో D.D. తీసి D.D. ని అకౌంట్ పేయీ ముద్ర వేయించి గానీ, క్రాస్ చేసి కాని పంపాలి. ఈ గొడవలు లేకుండా బోలెడుమంది వస్తుంటారు. నమ్మకస్తులైన మన వాళ్ళద్వారా పంపితే సరి.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధర్గాస్వామి

1. శ్రీ మాస్టారి ఆరాధన చక్కగా జరిగినందుకు చాల సంతోషము. నాకు వ్రాయకుంటే ఏమీ పరవాలేదు. ఈ అన్నదానాలలో ముఖ్యంగా అందరూ గమనించి ఆచరించవలసినదొక ముఖ్యమైన విషయమున్నది.

అందరూ కలసి మెలసి, స్నేహభావంతో, ప్రేమతో ఒకే కుటుంబంగా, ఐకమత్యముగా, సుహృద్భావంతో జీవించటం అనే అలవాటు నేర్పడమే సాయి సంకల్పము. అందుకే ఇలాంటి సామూహిక కార్యక్రమాలు, ఉత్సవాలు, తిరునాళ్ళ వంటివి ఏర్పాటు చేసేవారు. కానీ నేడు ఈ మహత్తరమైన సాయి భావాన్ని మరుగుపరచి అన్నదానం, తిరునాళ్ళు, ఊరేగింపు గొప్పగానే చేస్తారు... కానీ అంతఃకలహములు, పార్టీలు, ముఖాలు, బేధభావాలు ఎక్కవై పోతున్నాయి.


అన్నదానాలలో సాయి ఆశించిన ప్రేమభావం పూర్తిగా లోపించి బంధుప్రీతి, గొప్పవారు, బీదవారు అనే బేధభావము చోటు చేసుకుంటుంది. నాకు తెలిసిన కొన్ని చోట్ల సరైన గుడ్డలు లేక, తలకు సరైన సంస్కారము (చమురు దువ్వడం వగైరా) లేక ఉండే దీన జనులను సపరేట్గా ఒక పంక్తిలో కుర్చోపెట్టడం వారికి వడ్డించే పదార్ధములు సాంబారు అన్నము మాత్రమే - మిగిలిన నైవేద్యాలు, పాయసాలు, స్వీట్సు అన్నీ సరైన గుడ్డలు ధరించి వచ్చినవారికి, మన బంధువులకు, ఎక్కువ విరాళాలిచ్చిన వారికే వడ్డిస్తారు. వీళ్ళందరికీ ఇంటికి తీసుకుపొమ్మని పొట్లాలు కట్టిస్తారు. నిజంగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అన్నార్తులై తినాలని ఆపేక్ష గలిగి, తినగలిగిన, జీర్ణించుకోగలిగిన బీదలకు చాలా స్వల్పంగా తీపి పదార్థాలు విస్తరకు రాస్తారు. ఇలాంటి చర్యలు చేసి బాబాగారికి మనస్తాపము కలిగించే కంటే అలాంటి పనులు చేయకుండా ఉండడం మంచిది కదా.

ఇండ్లకు గౌరవానికి పంపే పొట్లాలు వాళ్ళు తినలేరు. వాళ్లకి షుగర్, B.P. (బి.పి.) లు ఉంటాయి. ఆ పొట్లాలన్నీ శునకాల రూపాలలో ఉన్న సాయి ఆరగిస్తారు. ఇక్కడ అన్న సంతర్పణకు మానవ రూపంలో ఉన్న సాయిని తిరస్కరించి ఇండ్లలోని శునక రూపాలలోని సాయికి పెడితే సాయి సంతోషిస్తారా? ఇవే గాక, ఇలా జరగాలంటే ఎట్లా, ఇలాగే జరగాలని వాదులు, పోటీలు, కీచులాటలు. ఇలాంటి వాటికి నిలయాలయ్యే ఈ అన్నదానాల కంటే, చేయకుండా ఉన్నా ఉత్తమ మనిపిస్తుంది.

**ఇవి తలెత్తకుండా, ఐక్యత, ప్రేమ, సుహృద్భావము పెంపొందేటట్లు ప్రతివారూ చేసుకోవాలి. అది పెంపొందించుకునేందుకే ఈ కార్యక్రమాలు. అంతేగానీ ఇంత పెద్ద విశ్వాన్ని సృష్టించి ఎన్నో అనంత కోట్ల జీవులను పోషించే పరమాత్మ ఉండగా మనమెంతటివారము అన్నదానాలు చేసి జీవుల ఆకలి తీర్చేందుకు**.


2. మీరు ఎప్పుడూ కూడా పొరపాటున కూడా భావించరాని మాట "సర్వజ్ఞులు" అని వాడారు. ఇది చాలా తప్పు. భవిష్యత్తులో అలా ఎప్పుడూ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

భావించవద్దు. నేను మీలాంటి వాడినే. కాకుంటే కాస్త ఎక్కువగా చదువు తుంటాను, పని ఏమీ లేదు గనుక. అంతకు తప్ప ఏమీ లేదు.

3. మీ పాప ఫంక్షన్ చేయాలనే మీ కోరిక బాబా తీర్చి నందుకు సంతోషము.

అమ్మా! మానవుని దు:ఖమునకు కారణమేమి. అన్ని మతాలు, బౌద్ధ, జైన, ముస్లిం, క్రీస్తు, హిందూ మతాలు ఏమి చెపుతున్నాయి. సాయి ఏమి చెప్పారు.

**సర్వదు:ఖాలకూ మూలం కోరికే. దానిని మీరు ఎంత చంపితే అంత శాంతి, సుఖము అనుభవిస్తారు. అయ్యో కోరికే లేకుంటే ఇక బతకడం దండగ అనుకోకండి. సాయిచరిత్ర, గురుచరిత్ర చదివాక గంటల తరబడి యోచించండి. అలాంటి తీవ్రమైన యోచన కూడా పారాయణకంటే గొప్పదే. గురువును తెలుసుకోవాలి, ఎందుకొచ్చినట్లు, పిడకలేరు కోడానికా ?**

**శ్వాస వాయువులో, మట్టి మట్టిలో కలిసాక నీవు చేయగలిందేముంది, అన్నారు సాయి. గనుక మనం బ్రతికి ఉండగానే ఏమి చేయాలి? కోరికల నుండి బయట పడడమే మనం చేయదగ్గ, చేయవలసిన పని. అది సాగనప్పుడు ఎన్ని పనులు చేసినా దు:ఖం వెంటాడుతూనే ఉంటుంది. పనులు అంటే సాధనలు అని భావం.**


**భయము ఆందోళన మనలో ఉన్నాయంటే దానికి కారణం మనలో సాయి పై గల అవిశ్వాసమే కారణమంటారు మాష్టారు.** ఆయన మనలను కనిపెట్టి చూస్తున్నాడు. మన కష్టాలన్నీ మన ఉజ్వల భవిష్యత్తుకే అనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

గుర్తుంటే, ఇక భయం ఆందోళన రావు. అలాంటి ఎరుకతో, గుర్తుతో సాయిని గట్టిగా ఒక్క క్షణం వదలకుండా పట్టుకోవాలంటే మన పుణ్యం చాలా గొప్పదిగా ఉండాలి అంటారు గీతలో గాని, సాయిగాని. ఈ పుణ్యం పెంచుకోవాలంటే ఏ జీవికి ఉపకారం చేసినా పుణ్యమే. ఏ జీవికి అపకారం చేసినా పాపమే అంటారు వేమన గారు. ఏదో జీవులకు ఉపకారం చేసేది చేస్తూనే ఉన్నాము. ఆ జీవి రూపంలో సాయియే ఉన్నారన్న తీవ్ర ఎరుకతో చేస్తే అనంతమైన పుణ్యం వస్తుంది. అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా అన్నారు శ్రీ స్వామి వారు. ఏ ప్రాణిని ఆదరించినా నన్నే ఆదరించినట్లన్నారు సాయి. అంతకంటే గూడా త్రికరణ శుద్ధి గల నామజపం గొప్ప పుణ్యకార్యం. మీ కష్టాలను తలుచుకొని బాధపడే దానికంటే వాటినే ఆధారంగా చేసుకొని బాబాను స్మరించి ఈ ఊబిలో నుండి బయట పడే తీవ్ర ప్రయత్నం చేయండి. మీరు మీ బిడ్డలకు చక్కని సంస్కారాలు, అలవాట్లు నేర్పించే ప్రయత్నం చేయండి. ఆస్తిపాస్తులు ఇవ్వలేక పోతున్నామనే చింత పూర్తిగా వదలండి. మనం ఇచ్చినవి వారికి సంతృప్తినిస్తాయా? “మానవుడిచ్చింది నిలవదు, భగవంతుడిచ్చింది తరుగదు” అన్న సాయి మాట మరువకండి.


మానవుడు తరించాలంటే కష్టాలే గొప్ప వరాలంటారు మాష్టారు. కష్టాలు వచ్చినప్పుడు అందరూ ఏడుస్తూ కూర్చుంటారట. చక్కని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గురుభక్తుడు ఆ కష్టాలనే తనకు సద్గురు అనుగ్రహించిన వరాలని తలచి వాటి వల్ల అనుక్షణం దైవస్మరణ మరువకుండా సాగించి ముక్తి నొందుతారు అంటారు మాస్టారు. వారలా చేశారు. మనలనూ అలాగే చేయమంటారు.

4. శ్రీ స్వామి వారి దగ్గర ఉండాలంటే మీకు ఇబ్బంది లేదు. ఇప్పుడు శ్రీ సాయిమాస్టర్ నిలయంలో అలమరలు, తలుపులు పెట్టాము. మీరు రెండు లాకర్లు తీసుకొని వాటిలో మీ సామాను భద్ర పరచుకోవచ్చు.

5. నీ మీద అపవాదులు వేశారన్నారు. అదంతా మీ మంచికే సాయి అలా చేయిస్తున్నారు. నిరపరాధులను దూషిస్తే దూషించిన వారి పుణ్యం, దూషణకు గురియైన వారికి వస్తుందట. దూషణ అనుభవించిన వారి పాపం దూషించిన వారు తీసుకుంటారట. ఇది నూటికి నూరు పాళ్ళు సత్యం (వార్తాలాపం).

6. మందిరంలో సేవచేసే ఆమెకు బాబా డబ్బు ఇచ్చేందుకు ఎవ్వరూ ఆక్షేపణ చెప్పకూడదు. బాబా డబ్బులేకుంటే మనమైనా కాస్త వేసుకొని ఇవ్వాలి. తప్పక ఆమెకు ఇవ్వండి, నా వాటాగా 50 రూపాయలు పుస్తకాల డబ్బులో తీసి ఇవ్వండి.


మీరు త్వమేవమాతా పితాత్వమేవ అనే శ్లోకం మరచి పోవద్దు. నీవు చూచేదంతా కలసి నేనే అనే బాబా మాట ఆచరణలో పెట్టండి. మీకు కష్టాలు కలిగించేవారి ఎడల ఎలాంటి ద్వేషభావమూ రాకుండా చూచుకోండి. పైకి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కాదు అంతరాత్మలో మీ మనసు మీకు సాక్షి. బాబా నా ప్రారబ్దం పూర్తిగా ఖర్చు అయ్యేటట్లు త్వరగా చేయకూడదా? నాకు శాంతి, తృప్తి, ఆనందం ఈ జీవితంలో ఎప్పుడు చూపుతావు. అని మాత్రమే ప్రార్ధించండి. ఇది చేయండి, అది చేయండి అని అడగడం దండగ. నాకేది మంచిదో అది నాకంటే మీకే బాగా తెలుసు. నా మంచిని కోరే ఓ దేవా! నిన్నే నేను శరణుపొంది నీ ఆజ్ఞలను పాటించేటట్లు చేయండి అని ప్రార్థన చేస్తూ... 108 ప్రదక్షిణలైనా మందిరంలో కుదరకుంటే ఇంట్లోనైనా చేస్తుండండి. కుర్చీలో పటం పెట్టి, ఇంట్లో అయితే నిత్యం అరగంట టైం పెట్టుకొని చేయండి.

శ్రీ స్వామి వారి కృప సదా మీ కుండాలని ప్రార్థిస్తూ

పె.సుబ్బరామయ్య.

**“శ్రీ మాష్టారి భోదామృతం (శ్రీ మాష్టారి మంచిమాట)”, pages 282-284.**

గొలగమూడి

తేది. 25-10-2000


గురుబందువు లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. మీ లెటరు చేరినది. ధన్యవాదములు. మీ లెటరులో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

(1) పోటీలు, వంతులు, కీచులాటలు - వ్యక్తి ప్రాధాన్యత

(2) రామదాసి సంఘటన

(3) ఆలోచనలన్నీ అహంకారమే

అన్న విషయాలు తమరు ప్రస్తావించారని తలంచుచున్నాను.


(1) పోటీలు, వంతులు, కీచులాటలు రావడానికి వ్యక్తి ప్రాధాన్యతలే కారణము. వ్యక్తి ప్రాధాన్యత ఎందుకు వస్తుంది. తాను మందిరానికి ఎందుకు వస్తున్నాడో తెలియక పోవడంవలన. ఏది చేసినా పరవాలేదు. చేయక పోయినా పరవాలేదు ఎదుటి వ్యక్తి హృదయాన్ని గాయపరచరాదన్న ఎరుక ఏమారకుండా ఉంటే సున్నితమైన ప్రవర్తన వస్తుంది. ఆ ప్రవర్తన ద్వారా మన సంస్కరణ వీలౌతుంది. అవతలివ్యక్తి ప్రవర్తన పదిమందికి బాధకలిగిస్తుంది కదా అనవచ్చు. కానీ సర్వానికీ యజమాని సద్గురువే. ఆయనకు చెప్పి మన భాద్యత తీర్చుకుంటే సరి. ఈ ప్రయత్నంలో సబూరి మితిమీరి అవసరం. కానీ సద్గురువు మాత్రం శాశ్వత పరిష్కారం చేసి తీరుతారు. ఎవరైనా సరే గమ్యాన్ని గుర్తుచేసుకొని సాగుతుంటే పోటీలు, వంతులు, కీచులాటలకు తావే ఉండదు. అసలు గొడవంతా ఏదేదో సేవ అని భావించడంలోనే వస్తుంది. అసలు సేవ అంటే మనసును నిగ్రహించడమే అని ఎరుగక పోవడమే ఈ గొడవకు కారణము. **ప్రతివారిలోను వెలిగిపోతున్న సద్గురు జ్యోతికి ఆవరించియున్న మలినాన్ని**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**తొలగించుకోవడమే అసలైన సేవ, సాధన.** మిగిలినదంతా వ్యక్తుల అజ్ఞానమే.

**పోటీలు వంతులు కీచులాటలద్వారా గురువుగారు మన ఎడల అసహ్యపడతారని ఎరుగకపోవడమే అలా ప్రవర్తింపజేస్తుంది.**

(2) రామదాసి సంఘటన ఒక్కటే సాధనకంతా ముఖ్యమైన బోధ - నీకు పనికిరాని వస్తువు ఇతరులకు ప్రేమతో ఇవ్వమన్నారు. అట్లాకాదు. మనకు పనికివచ్చేదే అనుకుందాము. దానిని ఎదుటివాని అవసరాన్నిబట్టి మన అవసరాన్ని కాస్త ఆపుకొని ఇవ్వగలిగితే సాయి మనలను అలా చేసినందుకు ఎంత గొప్పగా అనుగ్రహిస్తారో చూడండి. అలాంటి త్యాగం లేకుండా నాది, నాకు, అనే బంధము నుండి ఎలా విడుదల పొందగలం.


విద్యానగర్ మాష్టారు తాటాకు చాకలికి ఇవ్వడం విద్యానగర్ లో మాస్టారి ఇంటి వెనుక అంతా ఒపెన్సే. దడికడితే కాస్త మరుగుగా ఉంటుందని ఎంతో శ్రమతోటి నాలుగు మోపులు తాటాకు తెప్పించారు. మాష్టారు. తెల్లవారే ఒకచాకలి ఆ తాటాకు ఇస్తే రెండురోజుల తర్వాత తెచ్చి ఇస్తానని వచ్చాడు, నా దగ్గరకొస్తే కాదంటే కాదని పంపేశాను. నేను లేనప్పుడు మాష్టారిని అడిగాడు. తీసుకుపొమ్మన్నారు. ఇక మరలా అతడు తెచ్చి ఇవ్వలేదు. వీరు అడగబంపలేదు. తనకవసరమైన వస్తువును కూడా మాష్టారు ఎలా దానంచేస్తున్నారో చూడండి. రామదాసి తనకు పనికిరాని పుస్తకం ఇచ్చేందుకే తల పగులకొట్టుకొని చస్తానన్నాడు. ఇతనికి త్యాగం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అంటే ఏమిటో ఎలా బోధపడుతుంది ? ఎన్ని రోజులు శ్రీ విష్ణుసహస్రనామం చదివినా ఏమౌతుంది? నైతిక విలువలు విస్తరవంటివట. ఆధ్యాత్మికత అనేది భోజనమన్నమాట. అసలు విస్తరేలేకుండా అన్నం తినడం అసంభమంటారు శ్రీ మాష్టారు. ముందు నైతిక విలువలు పెంచుకుంటే అవే ఆధ్యాత్మికతకు మనలను దగ్గర చేస్తాయంటారు.

సర్వ అనర్థాలకు మూలం కోపం. కోపం ఎందుకొస్తుంది ? కావాలి అనే కోరిక వలన, కావాలి అనే కోరికను త్యాగం చేయకుండా విష్ణుసహస్రనామం చదువుతుంటే ఏమౌతుంది. ఈనాడు మన పారాయణలు కూడా ఈ రామదాసీ పారాయణ లాగానే ఉన్నాయి. పారాయణల వలన ప్రయోజనంలేదా ? అని మీరడగవచ్చు. లేకేమి ?. మనం చేరవలసిన గమ్యంవైపు నడవకుండా వెనుకకు నడుస్తున్నాము. గమ్యం చేరే కాలము ఎక్కువ తీసుకుంటుంది.
ఎప్పుడైనా ఎవరికైనా కోరిక వదలందే జన్మచక్రంలో నుండి విముక్తిలేదు.


అతడు రామదాసు గదా ? మరి దాసునకు కోపం తగదు గదా ? బాబా చెప్పినట్లు పుస్తకం కావాలంటే డబ్బుపారేస్తే వస్తుంది. మనిషి అలా వస్తాడా? అందరిలో బాబాను చూచేదిపోయి అందరిపైన ద్వేషభావం పెంచుకుంటుంటే ఇక సాధనేముంది. అవతలివాడు మనమీద ద్వేషభావం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

పెంచుకొని దూరమైతే మనమేమీ చేయలేము. మనభావం సరిగా ఉంటే చాలు.

(3) నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే - ఇది చెప్పరానంత గొప్పమాట. ఇది మనసు యెక్క స్వభావానికి సంబందించినది. మనలోని అహం ఎంత పలుచబడితే మన ఆలోచన అంత తగ్గుతుంది. మనం వద్దన్న విషయాల మీదకే ఈ పాడు మనసు పోతుంది. కూరగాయలు తరిగినంత సేపు కుదురుగా గురువుగారి రూపం ధారణ చేస్తూ నామం చెప్పవచ్చు గదా ? నిరంతరం నన్ను ఏమారుస్తూనే ఉంది నా మనసు. కేవలం అహంకారమనే అడ్డుగోడే అందుకు కారణం. బహిరంతరముల యందు వ్యాపించియున్న సాయిని వదలి లౌకిక విషయాల వెంబడి మనసు పరుగు తీయడమంటే అహంకారముకాక ఏముంది. తైలధారవలె మనస్సును సద్గురు మననంలో ఉంచవలసినది పోయి చెత్త ఆలోచనలు రావడం ఎంత దుర్మార్గమో గదా! పట్టువీడక యుద్ధం సాగిస్తే సాయి ఏనాటికైనా తప్పక సహాయపడకపోడనే నమ్మకమే నన్ను ఆ బాట వెంట నడుపుతుంది. ఈ లెటర్ల ద్వారా సత్సంగం చేసినా మంచిదేనని శ్రీ మాస్టారు ఇలా చేయిస్తున్నారండి.

నమస్కారములతో


పె. సు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సార్ సత్సంగం


మన బిడ్డలు కొంచెం ఎక్కువ సేపు పని చేసి వస్తే ఎండలో నుంచి ఎన్ని ఉపచారాలు చేస్తాం! ఆ! వేడి నీళ్లు తోడు, తుడుచుకోవడానికి గుడ్డ ఇవ్వు ఇన్ని చేస్తాం! మరి మనకి వచ్చి పని చేసి పోయేటటువంటి కూలి వాళ్లకి మనమేం చేస్తున్నాము? భగవంతుడే మన దగ్గరికి వచ్చి అంతసేపు పని చక్కబెట్టి వెళ్ళాడు. ఏమి చెయ్యం! ఇంకా కొంచెం సేపు చేయలేదని మాత్రం మాట పెడతాం! ఇట్లా ప్రతి అంశము లోనూ ఆయన్ని గుర్తిస్తూ ఉంటే మొదటి మెట్టు ఎక్కినట్టు! ఆ తర్వాత మెట్టు- నువ్వు మనసును స్వాధీనంలో పెట్టుకోవటం. స్వాధీనంలో పెట్టుకొని ఈ మెట్టు ఎక్కినామైన అంతా పూర్తి అయిన తర్వాత దాన్ని చేయాలి అని ఏమీ లేదు. రెండు ఆటోమేటిక్గా జరుగుతూ ఉండాలంట! మనసును కంట్రోల్లో పెట్టుకో! పరి పరి విధములు పోనీయవద్దు. జరిగేది జరగక తీరదు. జరగనివి ఎంతమంది వచ్చినా జరగవు. అది రమణ మహర్షి వాక్యం! జరిగేది జరగక మానవు, జరగనివి ఎంతమంది చెప్పినా జరగదు. అది గుర్తుపెట్టుకుంటే ఇక ప్లాన్లు వేసేదే లేదు. భవిష్యత్తులో ప్లాన్లు వేయటం ఉండదు. ఒక అమ్మిడి వరుసగా అనుభవాలు ఇస్తున్నా మన వక్రబుద్ధికి అది ఎన్నో జన్మల నుండి అలవాటైపోయింది పిచ్చి ఆలోచనలు! అది కంట్రోల్ లోకి రావటం కష్టం, కానీ కంట్రోల్ లోకి రావటం కష్టం అంటే ఆయన ఒప్పుకోడు. నువ్వు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

చేసిందేదీ? ఏది నీ ప్రయత్నం ఏది చూపించు? నువ్వు ఒక్క అడుగు వేస్తే పది అడుగులు వేస్తానన్నాడు. ఒక్క అడుగు వేయటం కాదు, ఒక్క అడుగు వేసే ప్రయత్నం ఏది? అది అడుగుతాడు ఆయన. పైన వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ పెట్టాలని వారం, 10 రోజులు అయిపోయింది తీసుకొొచ్చి అవి పడేసి.

ఏమయ్యా అని ఫోన్ చేస్తే మా అల్లుడికి, 'నువ్వు ఆ యాంగులర్స్ బిగించు తర్వాత ఆయన వస్తాడు. యాంగులర్స్ ఆయన వచ్చిన తర్వాత బిగించాలంటే రెండు రోజుల పని అవ్వద్ది, ఈ తడవ ఒక్క రోజుతో పోతుంది' అంటాడు.

ఇది అయ్యేదేనయ్యా మాకు చేత వచ్చునా వాడు వస్తే ఏమంటాడోనే అని నేను రకరకాలుగా అనుకుంటే అదేం లేదు, శివరత్నానికి తెలుసు, ప్రసాద్ కి తెలుసు వాళ్ళు వచ్చి బిగిస్తారు లే!


వాళ్ళు బిగిస్తారులే అంటే అది ఇక వచ్చే వారం ఆదివారం వస్తే కదా వస్తాడు ప్రసాద్. సరేలే అని శివరత్నం చేత ఫోన్ చేయించినా "ఏమయ్యా ఒక గంట సేపు వచ్చి పని చేసి పోకూడదయ్యా!" ఫోన్ అందటమే వెంటనే వచ్చేసాడు. ఆడ ఏదో ఆటో ఉందట ఆటోలో వచ్చినాడు. అన్నీ ఆయన చేస్తున్నాడు. ఆటోలో వచ్చినాడు ఆ పని పూర్తి చేసి పోతున్నాడు. నేను ఇక వారానికి ఆ పని పూర్తి అవుతుందని నేను అనుకున్నా! మరి ఆయన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చేస్తున్నాడు మనం నిమిత్తమాత్రులుగా ఫోన్ చేయటమే! నేను చేయబట్టి వచ్చింది అనుకుంటే అది అహంకారం. ఆయనే చేయిస్తున్నాడు, ఆయనే చేయిస్తున్నాడు. కనుక ఆయన ఒక పక్క ఇచ్చే అనుభవాలను మనం గుర్తిస్తుండాలి ఇది ఆయన చేసినది మనం చేసినది కాదు అని. **అలా గుర్తిస్తూ ఉంటే మన అహంకారం చస్తుందంట! ఆయనే చేస్తున్నాడంటే. చేయలేదు ఒకరోజు పిలిస్తే కూడా రాలేదు. ఆయనకు ఇష్టం లేదు రక్షించల! ఈ రోజు ఇష్టమైంది రక్షించాడు అనుకోవాల్సిందే గానీ అవతల వారిని నిందించటం తగదు అంటాడు.** పని విషయంలోనే కాదు ఎవడైనా మనకు అపకారం చేసే వాడి విషయంలో కూడా మనం అట్లానే తలంచవలెను. ఋణానుబంధం వలన అట్లా అపకారం చేస్తున్నాడు ఇప్పుడు అతనికి పుట్టిన బుద్ధులు కావు అవి. మన పూర్వజన్మ కర్మలే అతని చేత అపకారం చేయిస్తున్నాయి అని మనం గుర్తిస్తూ, నిరంతరం ఆయనే స్మరిస్తూ ఆయన యొక్క అంతర్యామిత్వాన్ని గుర్తిస్తూ ఉంటే మన అహంకారం అహంకారం తగ్గుతుంది. ఈ అహంకారం తగ్గినప్పుడు ఆయన మనకు మనసుని కుదుటపరుస్తాడు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## మహాత్ముల వాక్యాలు

- ❖ ప్రాణులు అన్నింటి రూపాలలో నేనే సంచరిస్తుంటాను. ఎవరిపై కోపించినా, దూషించినా నాకు చాలా భాధ కలుగుతుంది.
- ❖ నీవెవరితోనైనా పోట్లాడితే నాకు చాలా ఏహ్యం కలుగుతుంది. ఎవరి గురించి తప్పుగా మాట్లాడవద్దు. ఎవడు ధైర్యంగా, నిందను, దూషణను సహిస్తాడో వాడు నాకెంతో ఇష్టుడు.
- ❖ పోటీలు, వంతులు, కీచులాటలు మానితే దేవుడు కాపాడతాడు.

- శ్రీ షిరిడి సాయిబాబా

- ❖ “ఒరేయ్ అన్నది ఎవరయ్య” - మూడు వందలు పాపం లెక్క వ్రాసారయ్య. (ఎలా పోతుంది స్వామి ?) - అనుభవిస్తే పోతుంది.
- ❖ అందరినీ సమానంగా చూసుకుంటే దేముడు కనబడతాడు.

- శ్రీ వెంకయ్య స్వామి

-------- సద్గురు దేవా శరణం శరణం ---------



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు